నేతలకు ఎమ్మెల్యే స్వామి స్వాగతం

విశాలాంధ్ర-టంగుటూరు : చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్‌కి గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరించడం కోసం బస్సు యాత్ర, పల్లెనిద్ర కార్యక్రమానికి విచ్చేసిన నేతలకు కొండపి నియోజకవర్గం టంగుటూరు మండల సురారెడ్డిపాలెం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ స్వామి, దామచర్ల సత్య, సెగ్మెంట్ నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

మంత్రిని కలిసిన జడ్పీటీసీ ఏడుకొండలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పురపాలక మరియుపట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్‌ను గురువారం మార్కాపురం లోని ఆయన స్వగృహంలో కొనకనమిట్ల జడ్పీటిసి సభ్యులు అక్కి దాసరి ఏడుకొండలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈయన తోపాటు మండల వైకాపా కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి వైసీపీ నాయకులు ఉన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజక వర్గంలో ఆరు మండలాల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కనిగిరి డివిజన్ ఏడీఏ ఇవి రమణ అన్నారు. గురువారం కనిగిరిలో ఆరు మండలాల వ్యవసాయ అధికారులకు సమీక్ష సమావేశం జరిగింది. ఏడీఏ రమణ మాట్లాడుతూ రైతులకు పిల్లి పెసర, పచ్చిరొట్ట విత్తనాలను విధిగా పంపిణీ చేయాలన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాల నాణ్యతను పరిశీలించాలన్నారు. మినీ కిట్లలో కొర్ర, రాగి సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. కుర్ర రాగి సాగు చేస్తే కంది కంటే మెరుగైన దిగుబడి వస్తుందని అవగాహన కల్పించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పంటల భీమా, ఈ క్రాప్ నమోదు చేసేలా సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్య క్రమంలో ఆరు మండలాల వ్యవసాయ అధికారులు పి.జోష్నా దేవి, ఎస్ రంగాకృష్ణ, గోపికృష్ణ, వెంకటేశ్వర్లు, జి.మధు, కే రాధ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం యర్రగొండపాలెం మండలంలోని గురిజేపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివంగత నేత వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి బోరును ఆయన ప్రారంభించారు. గడప గడపకు మంత్రి వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. మంత్రి సురేష్‌కు గ్రామంలోని ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు తెలుపుతూ గడప గడపలో కరపత్రాలు పంపిణీ చేశారు. పథకాల ద్వారా పొందుతున్న లబ్ధితో సంతృప్తిగా ఉన్నామని ప్రజలు చెప్పారు. గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అధికారుల ద్వారా అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి

చేదూరి విజయభాస్కర్, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు జగనన్న సురక్షపై వీడియో కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో నేడు అనగా శుక్రవారం ఉదయం 11:30 గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుందని ఎంపీడీవో ఏ శ్రీనివాసమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగనన్న సురక్ష పై ముఖ్యమంత్రి ప్రసార కార్యక్రమం జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్కు జడ్పిటిసి సభ్యుడు ఎంపీటీసీ సభ్యులు, అన్ని పంచాయతీల సర్పంచులు విధిగా హాజరు కావాలన్నారు. సచివాలయాల సిబ్బంది రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ఆయా కార్యాలయాల్లో వీక్షణ కార్యక్రమాన్ని వీక్షించాలని ఆయన పేర్కొన్నారు.

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష ప్రారంభ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేందుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక టీవీ స్క్రీన్ ల ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో డి.జయమణి తెలిపారు. మండల స్థాయిలో జగనన్న సురక్ష శిక్షణ టీం సభ్యులతోపాటు ఎంపీటీసీలు జడ్పీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు వీక్షణ కార్య క్రమానికి హాజరుకావాలని ఆమె కోరారు.

జేఈఈ ర్యాంకర్ వెంకట మణిందర్‌రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎక్కంటి వెంకటమణిందర్ రెడ్డి ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షలలో ఆల్ ఇండియా స్థాయిలో పదవ ర్యాంకు సాధించాడు. ఈ విషయం తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి స్వయంగా గొల్లపల్లి గ్రామానికి వెళ్లి విద్యార్థి స్వగృహంలో అభినందించారు. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ వెంకట మణిందర్‌రెడ్డి భవిష్యత్తులో విద్యలో ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు, గ్రామానికిమంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్‌సిపి నాయకుడు సూరెడ్డి రామ సుబ్బారెడ్డి, దేవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎక్కంటి జగన్, ఎక్కడి రామిరెడ్డి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో మరో అరుదైన చికిత్స

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్: కనురెప్పలను పూర్తిగా మూసు కోలేకపోవడం "లాగోఫ్తాల్మోస్" (కను రెప్పలు మూసుకుపోవడం) లాంటి సమస్య సహజంగా లెప్రసి వ్యాధి సోకిన వారికి క్రమేపీ కంటి నరాలు దెబ్బ తింటాయి. తాళ్లూరు, బొద్దికూరపాడుకు చెందిన మందా అదెయ్య గత ఐదు సంవత్సరాలుగా లేప్రసి వ్యాధికి చికిత్స పొందుతూ వున్నారు. అయితే దీని ప్రభావంతో ఆదెయ్యకు కనురెప్పలను పూర్తిగా మూసుకోలేకపోవడం లాంటి సమస్య ఎదురైంది. దీంతో జిజిహెచ్ వైద్యులు "లాగోఫ్తాల్మోస్"గా దీనిని గుర్తించారు. జి జి హెచ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగం దీనిపై పూర్తి స్థాయి చికిత్స చెయ్యాలని నిర్ణయించారు. డాక్టర్ స్ఫూర్తి ఆధ్వర్యంలో విజయవంతంగా చికిత్స నిర్వహించారు. కంటి కండరాలని సరి చెయ్యడంలో భాగంగా ఆదెయ్య చేతి కండరాలను కంటికి సరి సరిపోయేలా చికిత్స నిర్వహించారు. గతంలో ఇలాంటి చికిత్సల కోసం గుంటూరు పంపించే వారమని జిజిహెచ్ సూపరింటెండెంట్ ప్రోత్సాహంతో జిజిహెచ్ ఒంగోలులోనే చికిత్స పూర్తి చేశామని ప్లాస్టిక్ సర్జరీ నిపుణురాలు డాక్టర్ స్ఫూర్తి సంగనబోయిన అన్నారు.

విజయవంతంగా చికిత్స అనంతరం

గురువారం ఆదెయ్యను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బాలాజీ నాయక్, హెచ్ఓడి డాక్టర్ రజనీలు ఆదెయ్యని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఆదెయ్యకి 12 వేల రూపాయలు ఇంటెన్సివ్‌ను కూడా అందిస్తోందని వీరు తెలిపారు. అధునాతన వైద్య సేవలు నిబద్ధత కలిగిన వైద్య బృందం వల్ల ఇలాంటి అరుదైన చికిత్స సాధ్యం అవుతుందని డాక్టర్ భగవాన్ నాయక్ అన్నారు. వైద్య సిబ్బందికి జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ రమేష్ కుమార్ అభినందనలు తెలిపారు.

కుష్టు వ్యాధి నిర్మూలనే ధ్యేయం

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కుష్టు వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పి.హెచ్.సి., యు.హెచ్.సి.ల పరిధిలో ఈ నెల 26 నుంచి వచ్చే నెల 16 వరకు కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని సర్వే చేసి గుర్తించాలన్నారు. ఈ సర్వేపై డివిజన్ వారీగా మెడికల్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. వారు క్రింది స్థాయిలో ఉన్న ఏ.ఎన్.ఎం.. ఆశా వర్కర్లు, వాలంటీర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి సర్వే వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశా వర్కర్లు, వాలంటీర్లు తమ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికీ, పాఠశాలలకు, కాలేజీలకు, హాస్టళ్లకు వెళ్లి ఈ సర్వే చేయాలన్నారు. గుర్తించిన అనుమానితుల వివరాలను ఏ.ఎన్.ఎం.యాప్లో నమోదు చేయాలన్నారు. వీరిని వ్యాధి నిర్ధారణ కొరకు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వద్దకు తీసుకువెళ్లి పరీక్ష చేయించాలన్నారు. వీరిలో ఎవరికన్నా వ్యాధి నిర్ధారణ అయితే వారికి డాక్టరు ఎం.డి.టి. మందులను ఇస్తారన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారు భయపడాల్సిన పనిలేదని వ్యాధి తీవ్రతను బట్టి 6 నుండి 12 నెలల పాటు చికిత్స తీసుకుంటే పూర్తిగా నయమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. కుష్టు వ్యాధి పట్ల ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. 2027 నాటికి కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించే దిశగా పనిచేయాలన్నారు. ఈ సర్వేలో భాగంగా ఇటుక బట్టీలలో, గనులలో పనిచేసే వారివి, మామిడి తోటలలోని కాపలాదారులు, సంచార జాతుల వారిని, గిరిజన ప్రాంతాలలో కచ్చితంగా ఈ సర్వే చేయాలన్నారు. ఈ సమావేశంలో డి.ఎం. హెచ్.ఓ. రాజ్యలక్ష్మి, జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టి.వి. ఆఫీసర్ డాక్టర్ డి.సురేష్ కుమార్, డి.ఈ.ఓ. రమేష్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్న వెంకటేశ్వర్లుకు నివాళి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని ముప్పలపాడు గ్రామంలో సిపిఎం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు సోదరుడు బడుగు చిన్న వెంకటేశ్వర్లు గత వారంలో గుండె సంబంధిత వ్యాధితో మృతి చెందగా చిన్న వెంకటేశ్వర్లు దశదినకర్మలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మరియు మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని బడుగు చిన్న వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల రాజశేఖర్,కటికల వెంకటరత్నం,తెలుగు రైతు అధ్యక్షులు ఇంద్రభూపాల్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు రవికుమార్ మాదిగ, చీకటి వెంకటసుబ్బయ్య, శ్యామల వెంకటేశ్వర్లు, కోటపాటి శేషయ్య, కొండే పోగు రాబర్ట్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ప్రధానోపాధ్యాయులు కుదారి రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం జగనన్న సురక్ష

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రజల అవసరాల కొరకు జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించారని సర్పంచ్ దంపతులు కటికల వెంకటరత్నం, రిబ్కా అన్నారు. గురువారం మండలంలోని గుడిపాటి పల్లి గ్రామంలో జగనన్న సురక్ష పథకంపై అవగాహన కల్పించారు. గ్రామ సచివాలయ సిబ్బంది, గృహా సారథులతో వారు మాట్లాడుతూ వార్డు సభ్యు, వలంటీరిలు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 90 శాతం కుటుంబాలకు లబ్ధి చేకూరేలా పలు పథకాలను ప్రవేశ పెట్టడం జరిగినది. సదరు పథకాలను పొందుటకు లబ్దిదారుల వారికి అవసరమగు ధృవపత్రములు మంజూరు చేయవలసిన ఆవశ్యకత కలదు. కుల, ఆదాయ, జనన, మరణ, వివాహ, కుటుంబ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం, సి.సి.ఆర్.సి కార్డు తదితర తొమ్మిది రకాల ధృవపత్రములను అందించుట జరుగుతుంది ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమములను సచివాలయ వ్యవస్థ ద్వారా పౌర సేవలు, పథకాల గురించి ప్రజలలో అవగాహన కల్పించి, అర్హత కల్గిన ఒక్క లబ్దిదారుడు కూడా విడిచి పెట్టకుండా ప్రత్యేక శ్రద్ధతో సచివాలయ సెక్రటరీలు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు అందరు సమన్వయముతో, సహకారంతో కార్యక్రమానికి మండలం సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంఎల్ఓ, వైసిపి సేవదల్ అధ్యక్షుడు నల్లబోతుల చెన్న కృష్ణయ్య, పంచాయతీ సెక్రటరీ పద్మ, వార్డు సభ్యులు కటికల అశోక్, మోషే పాల్గొన్నారు.

నేడు గుడిపాడులో టీడీపీ బస్సు యాత్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం గుడిపాడు గ్రామంలో శుక్రవారం భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర జరుగుతుందని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి గురువారం తెలిపారు. ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు భరోసానిస్తూ మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా బస్సు యాత్ర కొనసాగుతుందని వివరించారు. శుక్రవారం రాత్రి గుడిపాడు గ్రామంలో పల్లెనిద్ర చేయడంతో పాటు శనివారం తాళ్లూరు, బొమ్మిరెడ్డి పల్లి, మునుగోడు నుంచి కనిగిరికి చేరుకుంటుందని వివరించారు. కనిగిరిలో అన్న క్యాంటీన్ సందర్శన తోపాటు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చాకిరాల గ్రామం వద్ద నిర్మించిన టిట్కో ఇళ్ల సముదాయం దగ్గర సెల్ఫీ చాలెంజ్ కార్యక్రమంతో ఉంటుందన్నారు. సాయం కాలం వెలిగండ్ల మండలంలోని ఇమ్మడి చెరువు, పందువనాగులారం, గుడిపాటిపల్లి నుంచి వేములపాడు వద్ద ముగింపు ముగింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

నూతన ఉద్యాన అధికారిగా ఎం.రవిబాబు

విశాలాంధ్ర-దర్శి : ఉద్యానాధికారిగా రవి బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. దర్శి మండలం గతంలో పనిచేసిన మండల ఉద్యాన అధికారి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న పి ఆదిరెడ్డి నూతనంగా నియమితులైన మండల ఉద్యాన అధికారి బాధ్యతలు అప్పగించారు. నియమితులైన మండల ఉద్యమ అధికారి ఎం రవిబాబు దర్శి ఆదర్శ క్షేత్రంలో ఉన్నటువంటి ఉద్యాన శాఖ ఆఫీసు నందు అందుబాటులో ఉంటారని తెలిపారు. దరిశి ముండ్లమూరు మరియు తాళ్లూరు మండలాలకు ఉద్యాన అధికారిగా వ్యవహరిస్తారని అన్నారు. మూడు మండలాల్లో ఉన్నటువంటి రైతు సోదరులు ఈ విషయం గమనించి కొత్తగా నియమితులైన ఉద్యాన అధికారి సహకరించవలసినదిగా మీ యొక్క సమస్యలను తెలియ జేయలని కోరారు.

చంద్రయ్యకు నివాళులర్పించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని అయ్యవారిపల్లెకు చీమలదిన్నె చంద్రయ్య ఈ నెల నాలుగో తేదీన మృతి చెందారు. గురువారం ఆయన దశదిశ ఖర్మ జరిగింది. కార్యక్రమంలో పాల్గొని ఎల్ఎన్ పురం ఎంపీటీసీ సభ్యులు నరసింహారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, దోలా శేషాద్రి, శేషం మోషే, గోళ్ళ వీరబాబు, రాయవరపు శ్రీకాంత్ చౌదరి, కోటపాటి రామ్మోహన్‌రావు, చీమలదిన్నె రవీంద్రబాబు, మార్నేని రామకృష్ణ, కోటపాటి మాలకొండ రాయుడు, మార్నేని మాల్యాద్రి, బాసు శ్రీనువాసులురెడ్డి, మార్నేని మాలకొండయ్య, కోటపాటి గోపాల్, కోటపాటి మాలకొండయ్య, బొట్లగూడూరు సర్పంచ్ ఎర్రగొర్ల బాల, కోటా చినవెంకటేశ్వర్లు, గద్దె వెంకటేశ్వర్లు, వేమూరి ప్రభాకర్, తూమాటి భాస్కర్ రావు, కోనా చెన్నయ్య, కమ్మ బాలకృష్ణ, జింకా మధు, బోడా మహేంద్ర, బాసం మనోహర్, చీమలదిన్నె సుబ్బయ్య, తదితరులు పాల్గొని చంద్రయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

టీడీపీ బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-జరుగుమల్లి : తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భవిష్యత్తుకి గ్యారెంటీ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి వారిని చైతన్యం చేయడమే లక్ష్యంగా గురువారం నాడు జరుగుమల్లి మండలం నందనవనం గ్రామంలో టిడిపి అధిష్టానం చేపట్టినటు వంటి పల్లెనిద్ర బస్సు యాత్రను చేపట్టారు. అందులో భాగంగానే కొండపి నియోజక వర్గం తొలుత పార్టీ అధినాయకులు సూరారెడ్డి పాలెంలోని ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలుగురైతు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. దామచర్ల సత్య, దామచర్ల జనార్ధన్ ఎమ్మెల్యే బాల వీరాంజనేయ స్వామి, నూకసాని బాలా జీ హెలెన్ హేమలత. ఎరిక్సన్ బాబు, సూరారెడ్డిపాలెం నుండి బస్సు యాత్ర ప్రారంభించి వల్లూరమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తూర్పు నాయుడుపాలెం చేరుకొని దామచర్ల ఆంజనేయులు, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుఅర్పించి టంగుటూరు మీదుగా కలికివాయ గ్రామం నుండి జరుగుమల్లి మండలం నందనవనం గ్రామానికి బస్సు యాత్ర చేరుకున్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతిమహిళకు నెలకు రూ.1500 ప్రతి ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే వారికి అమ్మకి వందనం ద్వారా రూ.15 వేలు రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి పేద వాడి సంక్షేమమే లక్ష్యంగా తెలుగు దేశం పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు.

గుండె పోటుతో ఆర్మీ ఉద్యోగి మృతి



విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని నల్లగుంట్లకు చెందిన దండు చిన్న రంగయ్య (47) గుండె పోటుతో జమ్ము కాశ్మీర్‌లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇతను జమ్ములోని జనరల్ రిజర్వ్ ఇంజనీరింగ్ ఫోర్స్‌లో విధులు నిర్వహిస్తున్నారు.

పీసీపల్లి ఎస్సైని కలిసిన నేతలు

విశాలాంధ్ర-పీసీపల్లి : పెదచెర్లోపల్లి ఎస్సై ఏ నాగేశ్వరరావును పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఎస్సైని కలిసిన వారిలో ఏడిపిఎస్ రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య కనిగిరి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎర్రజాల బాల నారాయణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ మాల ఐక్యవేదిక నాయకులు శాంతరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జిపి రామారావు రిటైర్డ్ ఉపాధ్యాయులు కోటపాటి శేషయ్య బడుగు జనార్దన్ పొన్నం చెన్నయ్య స్వర్ణ యానాది తదితరులు సన్మానించారు.

శ్రీ వీరాంజేయస్వామి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన కంభం రోడ్డులో గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యింది. దేవస్థానం సర్వసభ్య సమావేశం గురువారం సాయంత్రం శ్రీ పాండురంగ స్వామి ఆలయంలో పిఎల్‌పి యాదవ్ అధ్యక్షతన జరిగింది. దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులుగా యక్కలి కాశీ విశ్వనాథం, అధ్యక్షులుగా నూకల శ్రీనివాసులు, కార్యదర్శిగా ఆలంపల్లి శ్రీని వాసులు, కోశాధికారిగా బొంతల సుధీర్, గౌరవ సలహా సభ్యులుగా తాళ్లపల్లి ఆదినారాయణ, గోపిశెట్టి కొండయ్య, పేరం సత్య నారాయణలు ఎన్నికయ్యారు. న్యాయ సలహాదారునిగా పి ఎల్ పి యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సభ్యులు అభినందించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా కక్షిదారుడు అయిన ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం కాపురస్తుడైనా **గోపిదేశి వెంకటేశ్వర్లు** గారి కుమారుడు **వెంకట లక్ష్మీనారాయణ** ఇచ్చిన సంజాయిషీ మేరకు ఈ ప్రకటన వేయడమైనది.

మా కక్షిదారుడికి సంబంధించిన అతని పేరుమీద వున్న గుంటూరు సబ్‌రిజిష్టర్ కార్యాలయంలో **డాక్యుమెంట్ నెం: 7831/1993 తేది:16-09-1983వ** సం॥రంలో రిజిష్టర్ కాబడిన ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ నుండి కోర్టుకు వచ్చు మార్గంలో **తేది: 01-06-2023తేదీన** పోయినది. కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో ఈక్రింది అడ్రస్సులో ఇవ్వగలరు. లేనిచో ఫోన్ ద్వారా తెలిపిన గోపిదేశి వెంకటేశ్వర్లు వచ్చి తీసుకోనగలరు.

బత్తిపూడి శ్రీనివాసరావు
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : 9440660929

యూనియన్ బ్యాంక్ Union Bank of India | **కొత్తపేట బ్రాంచి,**
హెచ్.నెం.12-12-83, ఓల్డ్‌క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు. ఫోన్ : 0863-2263445
E-Mail: ubin0564087@unionbankofindia.bank

ఋణగ్రహీతకు అమ్మకము గురించిన నోటీసు (30 దినముల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూలు 6(2)/8(6)) ప్రకారం

From : చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు.

To: ఋణగ్రహీత(లు) : **1)** మెస్సర్స్ కార్తికేయ కాటన్ ట్రేడర్స్, యజమాని : **వాకా మురళీకృష్ణ, తండ్రి : పున్నారెడ్డి, జిపిఎ : భీమనపాటి వరలక్ష్మి, భర్త : చంద్రశేఖరరెడ్డి,** డోరు నెం.26-46-64బి, పై అంతస్తు, మున్నంగి కాన్సెప్ట్ స్కూల్ దగ్గర, యన్‌జిఒ కాలనీ, గుంటూరు-522004, **2) శ్రీ వాకా మురళీకృష్ణ, తండ్రి : పున్నారెడ్డి,** జిపిఎ : భీమనపాటి వరలక్ష్మి, భర్త : చంద్రశేఖరరెడ్డి, డోరు నెం.26-46-64బి, పై అంతస్తు, మున్నంగి కాన్సెప్ట్ స్కూల్ దగ్గర, యన్‌జిఒ కాలనీ, గుంటూరు-522004, **3) శ్రీమతి చల్లా మంజూష, భర్త : వాకా మురళీకృష్ణ,** జిపిఎ : చల్లా శివ వెంకటరెడ్డి, డోరు నెం.26-46-64బి, పై అంతస్తు, మున్నంగి కాన్సెప్ట్ స్కూల్ దగ్గర, యన్‌జిఒ కాలనీ, గుంటూరు-522004, **4) శ్రీమతి చల్లా మంజూష, భర్త : వాకా మురళీకృష్ణ, జిపిఎ : చల్లా శివ వెంకటరెడ్డి,** డోరు నెం.26-46-64బి, పై అంతస్తు, మున్నంగి కాన్సెప్ట్ స్కూల్ దగ్గర, యన్‌జిఒ కాలనీ, గుంటూరు-522004, **5) శ్రీమతి భీనపాటి వరలక్ష్మి, భర్త : చంద్రశేఖరరెడ్డి,** డోరు నెం.26-46-64బి, పై అంతస్తు, మున్నంగి కాన్సెప్ట్ స్కూల్ దగ్గర, యన్‌జిఒ కాలనీ, గుంటూరు-522004

విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి వారికి ఋణపడిన సైకము వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (2002 లోని చట్టం 54) క్రింద ఆస్తి విక్రయము గురించి.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ద్వారా మిమ్ములను మీరు మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము చెల్లించమని **ది.20-02-2023** న నా ద్వారా/ బ్యాంకు ద్వారా కోరినను, బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.
నేను ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.24-05-2023** న సదరు యాక్ట్ ప్రకారం సంక్రమించిన అధికారములతో స్వాధీనం చేసుకోవడమైనది.
మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు** కు చెల్లించవలసిన మొత్తమును జమచేయలేదు. అందువలన దిగువ తెలిపిన రిజర్వుధర కంటే ఎక్కువగా ఈ దిగువ పేర్కొనబడిన ఆస్తులను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తరువాత ఈ-వేలము ద్వారా క్రింద ఉదహరించిన ఆస్తిని విక్రయించుట అనివార్యమైనది.
వేలం యొక్క తేదీ, సమయము మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయునట్టి ఈ-వేలము నోటీసు ద్వారా తెలియజేయబడుతుంది, మరియు సదరు ఆస్తి అత్యధిక ధరను ఆఫర్ చేసిన వ్యక్తికి విక్రయించబడుతుంది.
బ్యాంకు వారికి మరియు ఆసక్తిగల కొనుగోలుదారునకు ఆమోదయోగ్యమైన నియమనిబంధనలకు లోబడి ఆస్తిని ప్రైవేట్ విక్రయం లేదా వ్యక్తుల నుండి కొటేషన్లను స్వీకరించుట ద్వారా కూడా అమ్మవచ్చు కనుక, మీకు ఎవేని ప్రైవేట్ విక్రయం లేదా కొటేషన్లను స్వీకరించుట ద్వారా ఆస్తిని అమ్ము ఉద్దేశ్యము ఉన్న యెడల ఈ లెటరు/ నోటీసు అందిన తేదీ నుండి 7 రోజుల లోపు నాకు తెలియజేయవచ్చు. లేనియెడల, మీకు అటువంటి ఉద్దేశ్యము లేదని గ్రహించి నేను పైన ఉదహరించిన విధముగా ఈ-వేలము ద్వారా ఆస్తిని అమ్ముటలో తదుపరి చర్యలను తీసుకొనెదను.
ఒకవేళ మీరు గాని **ది.20-02-2023** వ తేదీన మీకు పంపిన నోటీసుననుసరించి చెల్లించవలసిన సైకము, తదుపరి జమకాదు వడ్డీ మరియు అన్ని విధములుగా బ్యాంకు వారికి ప్రస్తుత తేదీ వరకు అయిన రుసుములు, ఖర్చులతో సహా ఆస్తి అమ్మకమునకు నిర్దేశించిన తేదీకన్నా ముందుగా కాని లేదా కొటేషన్స్ ఆహ్వానము లేదా బహిరంగ వేలము లేదా ప్రైవేట్ ఒప్పందాల ద్వారా లీజుకిచ్చుట, అసైన్‌మెంట్ లేదా తనఖా ఆస్తులను అమ్మకపు ఒప్పందమునకు ముందు చెల్లించిన ఎడల, షెడ్యూలు లో ఉదహరించిన ఆస్తి విక్రయం నిలిపివేయబడును. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

స్థిరాస్తి వివరములు

1) అంకిరెడ్డిపాలెం గ్రామము మరియు పంచాయతీ ప్రస్తుతం గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ లోని జనచైతన్య లేఅవుట్ ప్లాట్స్, డి.నెం.25 నందు ప్లాట్ నెం.**368**లో చల్లా మంజూషకు చెందిన **200** చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ రెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.**365**, దక్షిణం : ఉమ్మడిరెడ్డి శ్రీలత యొక్క ప్లాట్ నెం.**368**, పడమర : **40** అ॥ల రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.**369**. (రిజర్వు ధర : రూ.**20,00,000/-** (అక్షరాల ఇరవై లక్షల రూపాయలు మాత్రము).
2) ప్రకాశం జిల్లా, ఒంగోలు, అన్నవరప్పాడు లోని రామ్ నగర్, 1వ లైను, యస్.నెం.**56/1 & 56/2**, సమీప డోరు నెం.**37-1-413(20)** నందు మైత్రేయవనం అపార్ట్‌మెంట్ లో 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.టియఫ్4 కు చెందిన అవిభాజ్యపు భాగమైన **34.14** చ॥గ॥ల స్థలము మరియు ఫ్లాట్ ప్లింత్ ఏరియా **1141** చ॥అ॥లు మరియు **100** చ॥అ॥ల కారు పార్కింగ్‌కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన ఆస్తి.స్థలమునకు హద్దులు : తూర్పు : వెంకట సుబ్బమ్మ ఆస్తి ప్లాట్ నెం.బి/1, దక్షిణం : **40** అ॥ల రోడ్డు, పడమర : కె. కృష్ణ మోహన్ ఆస్తి ప్లాట్ నెం.బి/**41**, ఉత్తరం : ఇతరుల ఆస్తి. ఫ్లాట్‌కు హద్దులు : తూర్పు : శూన్యాకాశము, దక్షిణం : శూన్యాకాశము మరియు ఫ్లాట్ నెం.**5**, పడమర : శూన్యాకాశము, ఉత్తరం : ఫ్లాట్ నెం.**3**. (రిజర్వు ధర : రూ.**39,71,000/-** (అక్షరాల ముప్పైతొమ్మిది లక్షల డెబ్బైఒక్క వేల రూపాయలు మాత్రము).

స్థలం : గుంటూరు | సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
తేది : 22-06-2023 | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు.

ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతరావుకు అభినందనలు

విశాలాంధ్ర-దర్శి : ఒంగోలులో జరిగిన ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకోవటం జరిగినది. ఈ నూతన కమిటీలో దర్శి నియోజకవర్గం ఏఐటీయూసీ కార్యదర్శిగా పని చేస్తున్న కోటంశెట్టి హనుమంతరావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గ ఎన్నికవటం జరిగినది. ఈ సందర్భంగా దర్శి ఏఐటీయూసీ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ హనుమంతరావు భవిష్యత్తులో ఇంకా మంచి పదువులు పొందాలని కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేయాలని వారు ఆకాంక్షించారు. హనుమంతరావు మట్లాడుతూ భాధ్యతగా పని చేస్తానని తేలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సింగరకొండ శ్రీను, విజయ్, ఆరునూరి బాబు, ప్రసాద్, గురవయ్య, వాలి, రమాదేవి, యేసు కార్మికులు పాల్గొన్నారు.

దాతలసాయం అభినందనీయం

విశాలంధ్ర-పామూరు : దాతల సాయం అభినందనీయమని తూర్పు కట్టకిందపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి కృష్ణారావు అన్నారు. గురువారం నుచ్చుపొద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత ప్రకాశం జిల్లా జనాభా లెక్కల అధికారి దుద్దుకూరి రామ సుబ్బారావు సహకారంతో రాత పుస్తకాలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసి కృష్ణారావు మాట్లాడుతూ పేద పిల్లలు విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అందించే ఉచితలతో పాటు దాతల సహకారం కూడా విద్యాభివృద్ధికి అవసరం అన్నారు. ఈ సందర్భంగా రామ సుబ్బారావు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతు శ్రీనివాసరెడ్డి, సిహెచ్ నిర్మల, యన్ కామాక్షి, జి మాలిని పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు జాల అంజయ్య

విశాలాంధ్ర-పామూరు : ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు జాలా అంజయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి జాలా అంజయ్య మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు ఉపాధి హామీ చట్టం ఆసరాగా ఉందని, అలాంటి చట్టాన్ని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నదన్నరు. వ్యవసాయ కార్మికులు ఐక్యమై ఈ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి కూలీలకు రెండు లక్షల కోట్లు కేటాయించాలని సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు వేతనం 600 ప్రకటించి అవినీతి లేకుండా చట్టాన్ని పకడ్బందీగా దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కే మాల్యాద్రి, వైవి నారాయణ, మాధవకృష్ణ, మహాదేవయ్య, అంకయ్య, రవణమ్మ, ఆదిలక్ష్మి ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

25న పోలేరమ్మ తిరునాళ్ళు

విశాలాంధ్ర-పామూరు : ఈ నెల 25 వ తేది ఆదివారం పట్టణంలోని గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి తిరునాళ్ళు జరుగునని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్ర, శని, ఆదివారాలలో అమ్మవారికి సద్ది సమర్పించాలని, ఆదివారం అమ్మవారికి పొంగళ్ళు సమర్పించి మొక్కులు తీర్చుకోవాలని కోరారు. సకాలంలో వర్షాలు కురిసి నీటి సమస్య తీరాలని, అంటూ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు క్షేమంగా ఉండాలని జరిగే శ్రీ పోలేరమ్మ తిరునాళ్ళకు వేలాదిగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని దేవాలయ కమిటీ కోరారు.

యువగళం పాదయాత్రలో వీరబాబు కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో మండలంలోని కంబాలదిన్నె ఐటీడీపి కోఆర్డినేటర్, యూనిట్ ఇన్చార్జి, గోళ్ళ వీరబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నెల్లూరు జిల్లాలో సాగుతున్న పాదయాత్ర లో వీరబాబు కుటుంబ సభ్యులు పాల్గొని లోకేష్ బాబుకి సంఘీభావం తెలిపారు.

ప్రభుత్వం వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రభుత్వం వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం ఒంగోలులోని సెంట్రల్ డ్రగ్ స్టోర్ ప్రాంగణంలో అత్యాధునిక సదుపాయాలతో కూడిన నూతన రిఫ్రిజిరేటర్ వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూ.35 లక్షల విలువైన వాహనాన్ని ప్రకాశం జిల్లాకు కేటాయించడం శుభపరిణామమని అన్నారు. పెద్ద వాహనం కాబట్టి ఒకేసారి ఎక్కువ కేంద్రాలకు మందులను త్వరగా సరఫరా చేయడానికి వీలుంటుందన్నారు. ఈ వాహనం ద్వారా మందులను ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 1009 ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేయవచ్చన్నారు. (-) 23 డిగ్రీల ఉష్ణోగ్రతలో కూడా వ్యాక్సిన్లను, మందులను స్టోర్ చేసుకుని సరఫరా చేయవచ్చన్నారు. సెంట్రల్ డ్రగ్: స్టోర్ను కలెక్టర్ తనిఖీ చేశారు. డ్రగ్స్టోర్ లో ఉన్న మందులు, వాటిని నిల్వ చేస్తున్న విధానం, ఈ-ఔషధి. రికార్డు రూము నిర్వహణ వంటి అంశాలను ఆయన పరిశీలించారు. డ్రగ్ స్టోర్లో ఎంతో విలువైన మందులు ఉంటాయని, వాటికి కావలసిన భద్రతా పరమైన ఫైర్, వెంటిలేషన్, కోల్డ్ స్టోరేజి సిస్టమ్ చూసుకోవడానికి టెక్నీషియన్స్ ఉన్నారన్నారు. ఈ ఔషధి ద్వారా ప్రాథమిక ఏరియా, జిల్లా, హాస్పిటల్కు మందులు సరఫరా చేస్తారన్నారు. ఇక్కడ ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటా యన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి. ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎం. విజయభాస్కర్, స్టోర్ మేనేజర్ అండ్ ఫార్మసిస్ట్ టి.రాజశేఖర్ రెడ్డి, ప్రోగ్రామింగ్ మేనేజర్ జె. విజయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను తగ్గించాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : విద్యుత్ చార్జీలు తగ్గించి, విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఐ యర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి దేవుండ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవేండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో విద్యుత్ చార్జీలు ఎనిమిది సార్లు పెంచితే సామాన్య ప్రజలు ఎలా బతకాలి అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారం భారీగా మోపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రభుత్వం ఆదేశాలకు తల వగ్గిన మీ ప్రభుత్వం ఏటా చార్జీలు పెంచుతుందన్నారు. నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు భీమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ భారం మోపనని తమరు వాగ్దానం చేసి ప్రస్తుతం ప్రజలపై రూ.50 వేల కోట్ల భారం మోపారని ఆయన అన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, బిఎస్పీ పార్టీ నాయకులు రఆచఏటఇ ప్రసాద్, బీసీ సంఘం నాయకులు గజ్జ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు చెవుల అంజయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు మాబువలి, సీపీయం నాయకులు సత్యనారాయణ ప్రసంగించారు. ఈ కార్య క్రమంలో సీపీఐ నాయకులు సక్కా తిరుపతయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ప్రతిభ చూపిన విద్యార్థికి అభినందనలు

విశాలాంధ్ర-కోమరోలు : మండలం రాజుపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జగన్ అన్న ఆణి ముత్యాలు కార్యక్రమంలో భాగంగా గురువారం పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన జి సుష్మితకు మూడు వేలు, ద్వితీయ బహుమతి కె జయమనికి రెండు వేలు డి రేణుకకు వెయ్యి రూపాయలను విద్యార్థులకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ సులోచన రాజుపాలెం సర్పంచ్ షేక్ హటేల్ పీరా, ఎస్ఎంసీ చైర్మన్ బాల ఓబయ్య అధ్వర్యంలో బహుకరించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ పాఠశాలలో పదవతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన జి సుష్మితను సన్మానించడం జరిగింది. రాజుపాలెం సర్పంచ్ హటేల్ పీరా మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి అత్యధిక మార్కులు సాధించాలి అని అన్నారు. వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదవి లక్ష్యం సాధించడానికి కృషి చేయాలి అని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ సులోచన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గిద్దలూరులో నియోజకవర్గంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. మాగులూరి శ్రీకాంత్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

విశాలాంధ్ర-మార్కాపురం : ఈ నెల 26 నుండి జూలై 16 వరకు అనుమానిత కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని స్క్రీనింగ్ చేసి వారిలో కుష్టు వ్యాధిగ్రస్తులను పక్కాగా గుర్తించే కార్యక్రమం చేపట్టనున్నట్లు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్ తెలిపారు. గురువారం మార్కాపురం డివిజన్ పరిధిలోని మెడికల్ ఆఫీసర్లకు, ఆషా నోడల్ అధికారులకు, కుష్టు వ్యాధి నోడల్ అధికారులకు అవగాహన కార్యక్రమం పట్టణంలోని అరవింద ఘోష్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే పనిలో భాగంగా ఆషా కార్యకర్తలు మరియు గ్రామ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి అనుమానిత కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించిన తరువాత వారిని వ్యాధి నిర్ధారణ కొరకు డాక్టర్ వద్దకు పంపించాలని సూచించారు. వ్యాధి లక్షణాలు ఉన్న వారిని ఈ సర్వేలో గుర్తించాలని మార్కాపురం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. రాహుల్ తెలిపారు. కుష్టు వ్యాధి నిర్ధారణ అయితే భయపడాల్సిన అవసరం లేదని వ్యాధి తీవ్రతను బట్టి ఆరు నెలల లేదా 12 నెలల పాటు చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని ఆయన తెలిపారు. వ్యాధిగ్రస్తులలో వచ్చే పుండ్లకు తీసుకోవలసిన జాగ్రత్తలను డిప్యూటీ పారామెడికల్ అధికారి రామిరెడ్డి తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, లెప్రసీ నోడల్ అధికారులు, ఆషా నోడల్ అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

'పేస్'లో ముగిసిన ఎన్‌సిసి క్యాంప్

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 12 నుండి నిర్వహిస్తున్న 34 ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి క్యాంపు గురువారం తో ముగిసింది. ఈ క్యాంపుకు ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు, కందుకూరు డివిజన్ల నుండి 374 మంది విద్యార్దులు హాజరయ్యారు. ఈ క్యాంపులో క్యాండెట్లు ఫైరింగ్, డ్రిల్, మ్యాప్ రీడింగ్,జడ్జింగ్ డిజైన్స్, ఫీల్డ్ సిగ్నల్స్, టెంట్ ఫిచ్చింగ్,ఫ్లాగ్ ఏరియా బ్రీఫింగ్ తదితర సబ్జెక్టులలో శిక్షణ ఇచ్చారు. నిర్వహించిన ఇంటర్ డివిజన్ కాంపిటేషన్లో ఒంగోలు డివిజన్ విజేతగా నిలిచారు. గుంటూరు ఎన్సిసి గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్ఎం చంద్రశేఖర్ ఈ క్యాంపును సందర్శించి క్యాంపులోని శిక్షణ స్టాండర్స్ను చూసి అభినందించారు. క్యాంపు నిర్వ హణకు విడిది ఇచ్చినందుకు పేస్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్కు 34 ఆంధ్ర బెటాలియన్ కమాండర్ కల్నల్ అజయ్ అభినందనలు తెలిపారు.

నేడు పూల సుబ్బయ్య వర్ధంతి సభ

విశాలాంధ్ర-మార్కాపురం : నమ్మిన సిద్ధాంతం కోసం, కష్ట జీవుల సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో చేరి తుదిశ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన అమరజీవి పూల సుబ్బయ్య 36వ వర్ధంతి సభ ఈ నెల 23వ తేది శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్లో జరుగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఏఐటీయూసీ అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, జిల్లా సిపిఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణ, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందె నాసరయ్య, జిల్లా ఎఐటియుసి కార్యదర్శి యస్ కె.కాశిము తదితరులు హాజరుకానున్నారు. కావున ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, పూల సుబ్బయ్య కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పట్టణ సిపిఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న గురువారం ఒక ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు.

విత్తన దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : దర్శి సహాయ వ్యవసాయ సంచాలకుల కే.బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో పెద్దారవీడు మండలంలోని పలు విత్తనాల దుకాణాలను గురువారం తనిఖీ చేయడం జరిగింది. విత్తనాల దుకాణాల యందు సర్టిఫికెట్లు మరియు రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఒక షాపులో ప్రిన్సిపుల్ సర్టిఫికెట్లు లేనందువలన దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు 37,810 విలువగల సరుకులు స్టాఫ్ సేల్స్ రాయడం జరిగిందని, రైతులందరూ షాపుల నందు విత్తనాలు పురుగుమందులు బలం మందులు ఏవి కొన్నా కూడా బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఎరువుల డీలర్లు రైతులకు బిల్లు ఇవ్వకుండా అమ్మకాలు జరిపిన లేదా నకిలీ విత్తనాలు పురుగు మందులు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటానని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి కే.బుజ్జి బాయి పాల్గొన్నారు.

ఉచితంగా కందుల మంజూరు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఖరీఫ్ సీజన్లో రైతులకు ఉచితంగా కందులు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 17 రైతు భరోసా కేంద్రాలకు 58 క్వింటాళ్ల ఎల్ ఆర్ జి52 రకం కందులు 4 కేజీల సంచి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా కొర్రలు 44 కేజీలు సి ఆర్ రకం రెండు కేజీలు సంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. కావలసిన రైతులు మీ గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో పూర్తి ఆధారులతో దరఖాస్తు చేసుకొని విత్తనాలు పొందాలని ఆయన తెలిపారు.

శ్రీ సాయి ప్రతిభ పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానం ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్ ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు శ్రీ సాయి ప్రతిభ పురస్కారాలు ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అందజేశారు. గురువారం కనిగిరి బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం విజయలక్ష్మి అధ్యక్షతన షిరిడి సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులకు కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏఎంసీ చైర్మన్ సరిత రెడ్డి, డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర రావు, సిఐ శివరామకృష్ణారెడ్డి, కేటీఆర్ విద్యా సంస్థల అధినేత కుందూరు తిరుపతిరెడ్డి, రంగ నాయకుల రెడ్డి ముఖ్య పాల్గొని తొలుత సరస్వతి దేవి, శిరిడి సాయిబాబా విగ్రహాలకు పూలమాలవేసి ప్రార్థన చేశారు. పదో తరగతిలో 550 మార్కులు సాధించిన 70 మంది విద్యార్థులకు, ఇంటర్మీడియట్ లో 950 మార్కులు సాధించిన 40 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు అందించారు. ప్రతిభ సాధించిన పేద విద్యార్థులకు 17 మందికి శిరిడి సాయిబాబా దేవస్థానం ట్రెజరర్ ముచ్చర్ల ధర్మారావు, కౌన్సిలర్ దేవకి రాజీవ్, వైసిపి నాయకులు రియాల్టర్ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి రూ.2000 చొప్పున నగదు అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సాయిబాబా ఆలయంలో భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రసాద్ రావు, నారాయణరెడ్డి, రామిరెడ్డి, రాజాల ఆదిరెడ్డి, రమణయ్య, కౌన్సిలర్లు ఇతర వైసిపి నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ట్రావెల్స్ బస్సులో మంటలు - తప్పిన ఘోర ప్రమాదం

విశాలాంధ్ర-జరుగుమల్లి : జరుగుమల్లి మండలం కె బిట్రగుంట గ్రామ సమీపన జాతీయ రహదారిపై ఓ ప్రవేట్ ట్రావెల్ బస్సులో షాట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైన సంఘటన గురువారం నాడు చోటుచేసుకుంది. స్థానిక వివరాలు ప్రకారం ఈ ప్రవేట్ ట్రావెల్ బస్సు హైదరాబాద్ నుండి పాండిచ్చేరి వెళ్తుండగా బుధవారం అర్ధరాత్రి కె బిట్రగుంట గ్రామ సమీపానకి రాగానే ఒక్క సారిగా బస్సు లో మంటలు చెలరేగాయి వెంటనే డ్రైవర్ అప్రమత్తమై ప్రయాణికులను క్రిందికి దింపగానే బస్సు అంతటా మంటలు పూర్తిగా అలుముకొని ప్రయాణికులు చూస్తుండగానే లగేజ్తో సహా మొత్తం మంటల్లో దగ్ధమైన ఘటన జరిగింది. ఆ సమయంలో బస్సులో సుమారు 25 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు,డ్రైవర్ అప్రమత్తం తో ప్రయాణికులంతా ప్రాణాలతో సురక్షితంగా బయటపడినట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బది మంటలు అదుపు చేశారు. తదుపరి జరుగుమల్లి పోలీసులు సిబ్బంది, యస్సై వెంకటేశ్వరావు ప్రయాణికులను సురక్షిత ప్రాంతానికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

నవోదయకు ఎంపికైన విద్యా కుసుమాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : నవోదయ విద్యాలయానికి జరిగిన ప్రవేశ పరీక్షలో తాళ్లూరు మండలంలోని గ్రామీణ బాలికలు తమ ప్రతిభను కనబరిచారు. నవోదయ విద్యాలయం 6వ తరగతిలో చేరడానికి ఇటీవల జరిగిన ప్రవేశ పరీక్షలో తాళ్లూరు మండలానికి చెందిన నలుగురు బాలికలు ఎంపి కయ్యారు. మండల కేంద్రమైన తాళ్లూరుకు చెందిన యిడమ కంటి తేజోమయి, ఉష, ఆవుల వెన్నెల రెడ్డి, లక్కవరం గ్రామానికి చెందిన డి.నాగజ్యోష్ణలు అత్యధిక మార్కులు సాధించి ఆరవ తరగతిలో ప్రవేశానికి ఎంపికయ్యారు. వీరు మార్కాపురం వద్ద గల కలుజువ్వలపాడు నవోదయ విద్యాలయానికి ఎంపికయ్యారు. గ్రామీణ ప్రాంతంలో చదివి ప్రవేశ పరీక్షలో ప్రతిభకు కొరత లేదని చాటి చెప్పిన బాలికలకు, వారి తల్లిదండ్రులకు పలువురు అభినందనలు తెలిపారు.

చిన్నారుల వికాసమే లక్ష్యం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : చిన్నారుల వికాసమే అంగన్వాడీల లక్ష్యమని మద్దిపాడు సిడిపిఓ యువాంజలి అన్నారు మండల కేంద్రమైన నాగులుప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషోర్ బాలికలకు రక్తహీనత పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఇవాంజెలిన్ మాట్లాడుతూ కిషోర బాలికల్లో రక్తహీనత అవగాహన సదస్సు నిర్వహించా మన్నారు వ్యక్తిగత వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ఉదాహరణ చేస్తాయన్నారు.

గ్రామ వ్యవసాయ సహాయ అధికారి స్వాతి భాయి సస్పెండ్

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పసుపుగల్లు గ్రామ వ్యవసాయ సహాయ అధికారిని రమావత్ స్వాతి భాయినీ సస్పెండ్ చేస్తూ డీఏవో ఎస్ శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ గురువారం తెలిపారు. 2021-2022 ఖరీఫ్ సీజన్లోనలుగురు రైతుల కు పంటలు వేయకపోయినా, పంటలు వేసినట్లు పంట నష్టపరిహారం జాబితాలో పేర్లు రాసి అనర్హులైన నలుగురికి 4 లక్షల 82 వేల రూపాయలు పరిహారం అందింది. దీంతో కొందరు వ్యవసాయ రైతులు పంట వేయని వారికి పరిహారం ఎలా ఇచ్చారని జిల్లా అధికారులకు సమాచారం చేర వేశారు. దీంతో జిల్లా అధికారులు పసుపుగల్లు గ్రామానికి వచ్చి ఎంక్వ యిరీ చేయడంతో పరిహారంలో తప్పు జరిగిందని నిర్ధారణ కావడంతో ఆమెను సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు అందాయని వ్యవసాయ అధికారి ఫారుక్ తెలిపారు.

పూజారి కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-జరుగుమల్లి : మండల పరిధిలోని నర్సింగోలు గ్రామంలోని ప్రముఖ శివాలయం ప్రథమ పూజారి అనారోగ్యంతో ఉన్న జంధ్యాల భాస్కర్ శాస్త్రిని గురువారం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య వెళ్లి పరామర్శించారు. గత కొన్నేళ్లుగా నర్సింగోలు శనీశ్రాలయంలో పూజారీగా కొనసాగుతున్న జంధ్యాల భాస్కర్ శాస్త్రి ఆలయానికి విశిష్ట సేవలు అందించారు. దామచర్ల సత్య వారి కుటుంబానికి ధైర్యం చెప్పి ఆలయానికి అండ దండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ప్రధాన పంటగా కొర్రసాగు చేపట్టాలి

గ్రామ సర్పంచ్ ఎస్కె కాలేశావలి

విశాలాంధ్ర-తాళ్లూరు : రైతులందరూ తమ వ్యవసాయ భూములలో ప్రధాన పంటగా కొర్ర సాగు చేపట్టాలని గ్రామ సర్పంచ్ ఎస్కె కాలేశావలి అన్నారు. మండలంలోని మల్కా పురం, రజానగరం గ్రామాలలో గురువారం రైతు భరోసా కేంద్రం నందు కొర్ర విత్తనాల మినీ కిట్లు పంపిణీ చేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ఎస్.కె కాలేశావలి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కాలేశావలి మాట్లాడుతూ రైతులు ప్రధాన పంటగా కొర్ర పంటను సాగు చేసి తక్కువ పెట్టుబడితో, నాణ్యమైన, అధిక దిగుబడిని సాధించవచ్చని ఆయన అన్నారు .మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు మాట్లాడుతూ 2023వ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో కొర్ర పంట సాగు పెంచడమే లక్ష్యంగా రైతు భరోసా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇస్తూ పనిచేయాలని ఆయన అన్నారు. పురుగు మందులు ,రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి పంట మార్పిడిని ప్రోత్సహిస్తూ కొర్ర సాగు చేసినట్లయితే అధిక దిగుబడితోపాటు అధిక ఆదాయాలు పొందవచ్చని ఆయన అన్నారు. కొర్రలో పిండి పదార్థములు, మాంసకృతులు, క్రొవ్వు లు, ఖనిజ లవణాలు, అన్ని రకాల పోషక విలువలు తగిన పాళ్లలో ఉన్నాయని ఇది మంచి ఆరోగ్యకరమైన ఆహారం అని దీనిని ప్రోత్సహించడం అందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విత్తనాల మినీ కిట్లను పంపిణీ చేశారు. ఎంపీటీసీ మేడగం వెంకట్రామిరెడ్డి, ఏఈఓ నాగరాజు, గ్రామ రైతు నాయకులు వీరమాసు వెంక టేశ్వర్లు పాల్గొన్నారు.

వైసీపీ పాలనంతా దోచుకోవటం,దాచుకోవటం

బీజేపీ నేత యోగయ్య యాదవ్ ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో వైసీపీ పాలనంతా దోచుకోవటం, దాచుకోవటంలా సాగుతుందని ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్యయాదవ్ ధ్వజమెత్తారు.పధాన మంత్రి నరేంద్రమోడీ గారి 9సంవత్సరాల సేవా. సుపరిపాలన. పేదల సంక్షేమం లో భాగంగా చేసిన అభివృధి గురించి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేయుటం జరిగింది. ఈ సందర్భముగా యోగయ్యయాదవ్ మాట్లడుతూ ఈ రాష్ట్రా ములోజగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన 4సంవత్సరాలలో కేంద్రం నుండి 2.76లక్ష ల రూపాయల నిధులు మంజూరు చెస్తే వాటిని సంక్షేమ పథకాలు పేరుతోమీ పార్టీ కార్యకర్తల ద్వారా పప్పు. బెల్లాలు గా పంపిణీ చేయటమే కాకుండా మీ పార్టీ లేబుల్ వేయటానీ తీవ్రముగా ఖండిస్తున్నా మన్నారు. రైతులకు పంట సాయం క్రింద సంవత్సరానికి రూ. 6000రూపాయలు కేంద్రం ఇస్తుంటే జగనన్న రైతు భరోసా పెరుతో మీరు ఇస్తున్నట్లు ప్రచారం చేయటాన్నీ ఖండిస్తున్నా మన్నారు. ఒంగోలు నగరానికి కేంద్రం నుండి మంచి నీరు. డ్రైనేజ్లకొరకు రూ.100కోట్ల పైన నిధులు మంజూరు చెస్తే ఒంగోలు కుప్రతి రోజూ మంచి నీరు అందించ గలుగుచున్నారా,పెద్ద వర్షం వస్తే ఒంగోలు లోని రోడ్ల మీద కు డ్రైనేజ్ నీరు వస్తున్నా గానీ రెండు ప్రభుత్వాలు టిడిపి, వైఎస్సార్సీపీ నాయకులు పట్టించు కోలేదు అనీ ఈ 100కోట్లు ఏమైనట్టు ఆని ఆయన ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగ్గెం శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ యాదవ్, రాంబాబు, రాజశేఖర్, సత్యవతి. ప్రియా రాధికా. పూని లక్ష్మి యాదవ్, మధు యాదవ్,మనోజ్ యాదవ్,మోజే. నన్నేపోగు సుబ్బారావు, రాయపాటి అజయ్, రాము, రాగయ్. పూని అంజమ్మ పాల్గొన్నారు.